కళాశాల మైదానంలో లైటింగ్ ఏర్పాటు చేయాలి

బోథ్, నవంబర్ 25: బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సెంట్రల్ లైటింగ్, గుంతలు ఉన్న చోట మొరం వేయించాలని సీపీఐ నాయకులు సోమవారం ఎంపీడీవో రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ప్రాంతంలో సరైన లైటింగ్ లేకపోవంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాత్రి పూట ప్రజలకు రాకపోకలు సులభమవుతుందన్నారు. కార్యక్రమంలో బోథ్ సీపీఐ పట్టణాధ్యక్షుడు నరేశ్, మున్సిఫ్ పాల్గొన్నారు.

సోయా కొనుగోలు నిలివేత

బోథ్, నవంబర్ 25 : బోథ్ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్, సహకార సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న సోయా బీన్ కొనుగోలును రెండు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు కేంద్రం ఇన్‌చార్జి గోలి స్వామి తెలిపారు. మంగళ, బుధవారాల్లో కొనుగోలు ఉండవని పేర్కొన్నారు. రైతులు సహకరించాలని కోరారు. గురువారం నుంచి కొనుగోలు యథావిధిగా మొదలవుతాయని పేర్కొన్నారు.

శైలజ మృతికి కారకులైన వారిని శిక్షించాలి

ఎదులాపురం, నవంబర్ 25: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడిలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతికి కారకులైన పాఠశాల హెచ్ఎం, వార్డెన్, డీటీడీవోలను కఠినంగా శిక్షించాలని టీఏవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పూసం సచిన్ డిమాండ్ చేశారు. విద్యార్థికి సరైన వైద్యం అందించలేని ఐటీడీఏ పీవోను తొలగించాలన్నారు. శైలజ కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తక్షణమే కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

క్రమం తప్పకుండా టీకాలు వేయాలి

ఎదులాపురం, నవంబర్ 25 : ఆదిలాబాద్ జిల్లాలో ఏ ఒక్క చిన్నారి తప్పిపోకుండా టీకాలు వేయాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం ఆదిలాబాద్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య సిబ్బందికి రోగనిరోధకత, తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ట్రైనర్లు ఏ విధంగా టీకాలు వేయాలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ చిన్నారులకు వేసే నిరోధక టీకాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అబ్జర్వర్స్ డేవిడ్, అతుల్, మురళి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి వైసీ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్,25: నిర్మల్‌లోని వైద్య కళాశాలలో సోమవారం మహిళా శక్తి క్యాంటీన్లు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్, మెప్మా పీడీ సుభాష్, అధికారులు పాల్గొన్నారు.

స్కాలర్ షిప్‌ను విడుదల చేయాలి

నిర్మల్ అర్బన్, నవంబర్ 25 : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ కైలాస్ సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో డీఐఈవో పరశురాంకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఊరంతా తిరిగి అధ్యయనం

- కదిలి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన శిక్షణాధికారులు

దిలావర్‌పూర్, నవంబర్ 25 : న్యూలోలం గ్రామంలో సోమవారం (రెండవ రోజు) సివిల్ సర్వీస్ శిక్షణాధికారులు ఊరంతా తిరిగి పలు అంశాలపై అధ్యయనం చేశారు. శిక్షణలో భాగంగా ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. అక్కడి నుంచి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. ఉపాధి, విద్య, వైద్యం వంటి వాటి అమలు గురించి గ్రామస్తులను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.

దిలావర్‌పూర్: విద్యార్థులతో మాట్లాడుతున్న సివిల్ సర్వీస్ శిక్షణాధికారులు

కదిలి ఆలయంలో ప్రత్యేక పూజలు...

కదిలి పాపహరేశ్వర ఆలయంలో సివిల్ సర్వీస్ శిక్షణాధికారులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టత గురించి పండితులు, గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, మిషన్ భగీరథ ఏఈ రాజశేఖర్, ఎంపీవో గోవర్ధన్, ఈజీఎస్ ఏపీవో దివ్యరెడ్డి, ఐకేపీ ఏపీఎం సులోచనరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్‌కుమార్, స్వాతి, టీఏ రమణ, ఫీల్డ్‌అసిస్టెంట్ గోవిందుల మహేశ్, అంగన్‌వాడీ టీచర్ శ్యామల, రేషన్ డీలర్ చిన్నయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: కేజీబీవీ విద్యార్థినులతో ట్రైనీ ఐఏఎస్‌లు

సోన్, నవంబర్ 25: నిర్మల్, సోన్ మండలాల్లోని నీలాయిపేట్, చిట్యాల్, బొప్పారం గ్రామాల్లో సోమవారం రెండో రోజూ శిక్షణ ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్‌లు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. పాఠశాలలో వసతులు, అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్య ప్రమాణాలు పరిశీలించారు. బొప్పారంలో గ్రామం మ్యాప్‌ను వేయించుకొని పలు విషయాలను పరిశీలించారు. వారి వెంట తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానంద్‌రావ్, సురేశ్, రెవెన్యూ సిబ్బంది, ఉన్నారు.

కేజీబీవీని సందర్శన

లక్ష్మణచాంద, నవంబర్ 25: మండల కేంద్రంలోని కేజీబీవీని ట్రైనీ ఐఏఎస్‌లు సందర్శించారు. విద్యార్థులతో వారు మాట్లాడారు. విద్యార్థులు వివిధ అంశాలలో ఉన్న నిష్పాదనను పరిశీలించారు. వారికి అవసరమైన సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి నవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీవో 17ను రద్దు చేయాలని ధర్నా

ఆదిలాబాద్‌కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎన్పీఆర్టీ నాయకులు

ఎదులాపురం, నవంబర్ 25 : దివ్యాంగులకు ఆసరా పింఛన్ ఆదాయ పరిమితి విధిస్తూ తీసుకొచ్చిన జీవో 17ను రద్దు చేయాలని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు నగేశ్ డిమాండ్ చేశారు. సోమవారం ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలు ఇస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించి ఏడాది పూర్తి అవుతున్నా స్పందన లేదన్నారు. ఇచ్చిన హామీల అమలుతోపాటు జీవో 17ను రద్దు చేయాలన్నారు. ఎన్పీఆర్డీ సంఘం ప్రధాన కార్యదర్శి ఆరీఫా, అనసూయ, పొచ్చన్న, మారుబాయి, పూజ పాల్గొన్నారు.

గల్ఫ్ బాధితులకు అండగా ఉంటాం

నిర్మల్ అర్బన్, నవంబర్ 25 : గల్ఫ్ బాధితులకు అండగా ఉంటామని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కొద్ది రోజుల క్రితం ఉపాధి నిమిత్తం కువైట్‌కు ముథోల్ మండలంలోని రువ్వి గ్రామస్తుడు రాథోడ్ నాందేవ్ వెళ్లాడు. ఒంటెలు కాస్తూ సరిహద్దు దాటి సౌదీ అరేబియాలోకి అడుగుపెట్టాడు. కలెక్టర్ చొరవతో సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చాడు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా అధికారులను కలిసి కృతజ్ఞతలు తెలిపాడు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

సోన్, నవంబర్ 25 : లోటుపాట్లు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మల్ మండలంలోని రత్నాపూర్ కాండ్లీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్‌తో కలిసి తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీఎస్‌వో కిరణ్‌కుమార్, డీఎం వేణుగోపాల్, డీసీవో రాజమల్లు, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానంద్ పాల్గొన్నారు.

రోగులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే

రోగులను పరామర్శిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

ఎదులాపురం, నవంబర్ 25: తలమడుగు మండలం బరంపూర్ గ్రామానికి చెందిన రోగులు ఆదిలాబాద్ రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ నాయకులతో కలిసి వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్‌ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలి

ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

ఎదులాపురం, నవంబర్ 25 : వైద్య, ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ రెండో ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలని వైద్య, ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. ఏఎన్ఎంలకు రాత పరీక్ష లేకుండా రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 20 ఏండ్లుగా వైద్య, ఆరోగ్య శాఖలో సెకండ్ ఏఎన్ఎం, ఈసీఏ, అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఏఎన్ఎంలు విధులు నిర్వహిస్తున్నారని వైద్య, ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు ఆనంద, జ్యోతి, సంగీత, విజయలక్ష్మి, దేవుబాయి పాల్గొన్నారు.

సామన్యుల స్థితిగతులు మారడం లేదు

ఎదులాపురం, నవంబర్ 25 : ప్రభుత్వాలు మారుతున్నా సామాన్య ప్రజల స్థితిగతులు మారడం లేదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గణేశ్ మహారాజ్ అన్నారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సామాన్య ప్రజలకు ప్రభుత్వాలు అండగా ఉంటూ విద్య, వైద్యం అందించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రం లో అగ్రకులాల పాలనలో అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవితాలు మారడం లేదన్నారు. వారికి విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు చీటి వెంకటేశ్, మండలాల అధ్యక్షుడు గణేశ్, రాజేశ్వర్, నరేశ్, సంతోష్, అరవింద్, నాయకులు నవీన్, రమేశ్, తరుణ్ , సంతోష్, లక్ష్మణ్, సుధాకర్, రాథోడ్ నరేందర్, వినోద్, సాయి, స్వామి, గంగన్న, ప్రేమ్, ప్రమోద్, ఒమన్న, రవి, గంగాధర్, జగదీశ్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న డీఎస్పీ నాయకులు

నిర్మల్‌లో..

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 25 : తెలంగాణ ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని పాత కలెక్టర్ ఆఫీస్ భవనం ఎదుట నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజలకు ఉచిత విద్య, వైద్యంతో పాటు, ఉపాధి కల్పించాలని.. బహుజనులకు ఎకరం భూమి ఇవ్వాలని కోరారు. ఈ ధర్నాకు ముదిరాజ్ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి రవీందర్ మహారాజ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శైలేంద్ర శివయ్య, ఉపాధ్యక్షుడు బొజ్జు నారాయణ, ఉమ్మడి ఆదిలాబాద్ యువత విభాగం అధ్యక్షుడు పాతర్ల హరీశ్ ఉన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సోన్, నవంబర్ 25 : నిర్మల్ మండలం ముఠాపూర్ గ్రామ శివారులోని కర్తన్‌వాగులో పైపాన్ వద్ద సోమవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు నిర్మల్ రూరల్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... 40-50 సంవత్సరాల వయస్సుగల వాడని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ తెలిపారు.ఎవరైనా కనబడకుండా పోయి నట్లయితే నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బైంసా, నవంబర్ 25 : పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. ఓవైసీ నగర్‌కు చెందిన మహమూద్ ఖాన్, లాయక్ రోడ్డు దాటుతున్న క్రమంలో ఓ కారు వీరిని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా గమనించిన స్థానికులు క్షతగాత్రులను స్థానిక ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

ఆలయంలో చోరీ

లోకేశ్వరం, నవంబర్ 25 : లోకేశ్వరంలోని పెద్దమ్మ గుడి వీర బ్రహ్మేంద్రస్వామి శివాలయంలో 10 గ్రాముల బంగారం, 15 గ్రాముల వెండి ఆభరణాలను దుండగులు దొంగతనం చేశారు. ఈ విషయం గురించి చైర్మన్ గంగాధర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్‌తో దర్యాప్తు ప్రారంభించారు.

శ్రీ చక్ర శివాలయంలో దొంగతనం

నర్సాపూర్(జీ), నవంబర్ 25 : టెంబుర్ని గ్రామ శివారులోని శ్రీ చక్ర శివ లింగేశ్వర స్వామి మందిరంలో ఆదివారం రాత్రి హుండీకి వేసిన తాళం పగలగొట్టి అందులో గల రూ.4 వేలు గర్భగుడిలో గల నూనె డబ్బాను దుండగులు దొంగలించారు. పూజారి పడాలే రాజేశ్వర్ సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ హన్మాండ్లు తెలిపారు.

మహిళ అదృశ్యం

నర్సాపూర్ (జీ), నవంబర్ 25 : రాంపూర్‌గ్రామానికి చెందిన పంచగూడ రమ్య సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామంలోని మహా పోచమ్మ ఆలయం వద్ద బంధువులు పండుగ చేస్తున్నారని ఆదివారం ఇంటి నుంచి వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. సోమవారం ఆమె భర్త మధుస్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హన్మాండ్లు తెలిపారు.

టీచర్ కాలనీలో చోరీ

ఎదులాపురం, నవంబర్ 25: ఆదిలాబాద్ పట్టణం టీచర్స్ కాలనీలో సోమవారం మధ్యాహ్నం తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిందని మావల ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. కొమ్మూరు ప్రవీణ్ భాగ్యనగర్‌లో శుభకార్యానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి తాళం వేసి ఉన్న ఇంట్లో తలుపు గడియలు తెరిచి ఉన్నాయి. లోనికి వెళ్లి చూసేసరికి 42 తులాల వెండి, రాగిబిందె ఎత్తుకెళ్లారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

15 నెలల పాపకు అరుదైన శస్త్ర చికిత్స

ఎదులాపురం, నవంబర్ 25 : జనగాం జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన రజితకు 15 నెలల పాప శృతి కిడ్నీ స్టోన్స్‌తో బాధపడుతున్నది. రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ జైసింగ్ ప్రత్యేక చొరవతో ఆ పాపకు యూరాలజీ విభాగంలో భర్తీ చేయించి యూరాలజీ ప్రత్యేక వైద్య నిపుణుడు డాక్టర్ కార్తీక్ అధ్వర్యంలో అనస్తేషియా వైద్య సిబ్బంది శరీరంపైన ఎలాంటి కోతలు లేకుండా కిడ్నీ స్టోన్స్ అత్యాధునిక లేజర్ టెక్నాలజీని ఉపయోగించి ప్రత్యేక పద్ధతి ద్వారా రాళ్లను శుక్రవారం తొలగించారు. సోమవారం ఆ పాపను డిశ్చార్జి చేశారు. శస్త్ర చికిత్స చేసిన వైద్యులకు, సహాయ సిబ్బందిని అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలి

ఇచ్చోడ, నవంబర్ 25: మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆదివాసులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా అధికారులు స్పందించి ఈ నెల 30వ తేదీలోగా ఏజెన్సీ ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో నాయకులు ఆత్రం మహేందర్, కొడప నగేశ్, మెస్రం శంభు, సంగెపు రమేశ్, మెస్రం ఆనంద్‌రావ్, కాత్లే విఠల్, శంకర్, మాధవ్, మెస్రం నాగోరావ్, కుమ్రం జ్యోతిరాం, రమేశ్ పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నిర్మల్ అర్బన్, నవంబర్ 25: కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్ అండ్ సంయుక్తంగా దేశ వ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి రాజన్న పిలుపునిచ్చారు. సోమవారం నిర్మల్‌లో నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో గంగామణి, కమల, కవిత, లక్ష్మి, వసంత, చిట్టి పాల్గొన్నారు.

బాబా ఫ్లెక్సీని చించివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఎదులాపురం, నవంబర్ 25 : రిమ్స్‌లోని సంత్ శ్రీ సద్గురు నారాయణ బాబా ఫ్లెక్సీని ఓ ఫౌండేషన్ సభ్యులు చించివేయడం తమ మనోభావాలను దెబ్బతీస్తున్నాయని వారిపై చర్యలు తీసుకోవాలని నారాయణ బాబా భక్త మండలి సభ్యులు కోరారు. సోమవారం శాంతినగర్‌లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను మర్యాద పూర్వకంగా వినతిపత్రం అందజేశారు. భక్తుల మనోభావాలు తీసేలా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకునేల కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందుగా రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్‌కు వినతిపత్రం అందజేశారు.

రెవెన్యూ శాఖలో కొనసాగించాలి

ఏవో రాంరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పూర్వ వీఆర్వోలు

ఎదులాపురం, నవంబరు 25: గతంలో రెవెన్యూ శాఖలో పని చేస్తూ వివిధ ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు అయిన తమను తిరిగి రెవెన్యూ శాఖలో కొనసాగించాలని పూర్వ వీఆర్‌వోలు సోమవారం ఆదిలాబాద్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తము ఇప్పటికే సర్వేను క్రమబద్ధీకరణ, ఉద్యోగ భద్రత, 6,12,18,24 సంవత్సరాల ఇంక్రిమెంట్లు, లాంటి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ప్రస్తుతం టీఎస్‌పీఎస్ ద్వారా 9168 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయడం వల్ల తమకు ఉద్యోగ భద్రత లేకుండా పోయి వేతనాలు రాని పరిస్థితి నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటి, ఉపాధ్యక్షుడు వామన్ రావు, సభ్యులు అనసూయ, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

బైంసా, నవంబర్ 25 : బైంసా మండలం కామోల్, మాంజ్రి, బిజ్జూర్, కుంసర, పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరైనట్లు ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ తెలిపారు. సోమవారం తన నివాసంలో బైంసా మండల నాయకులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఇక్కడమాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ వైస్ ఎంపీపీ నర్సారెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు భూమేశ్, నాయకులు ఉన్నారు.

రైతుల పక్షాన అసెంబ్లీలో మాట్లాడండి

బైంసా, నవంబర్ 25 : కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం న్యాయం చేయడం లేదని రైతుల పక్షాన అసెంబ్లీలో తమ గళాన్ని వినిపించాలని రైతు స్వరాజ్య వేదిక నాయకులు అన్నారు. సోమవారం తన నివాసంలో రైతు స్వరాజ్య వేదిక నాయకులు ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కౌలు రైతులకు ఎల్ ఈసీ కార్డులతో పాటు రైతు భరోసా పథకం వర్తించేటట్లు చూడాలన్నారు. రాష్ట్రంలో కౌలు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంగెపు బొర్రన్న, లక్ష్మన్న, సతీశ్, రైతులు ఉన్నారు.

వంతెన నిర్మాణ పనులు పరిశీలన

ఉట్నూర్ రూరల్, నవంబర్ 25 : సుద్దగూడ గ్రామం వద్ద నిర్మిస్తున్న వంతెన పనులను సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ పరిశీలించారు. అభివృద్ధి పనులలో నాణ్యత లోపించకుండా చూడాలని అధికారులకు సూచించారు. పనుల త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

తుకారాం 26వ వర్ధంతి సభను విజయవంతం చేయాలి

ఉట్నూర్, నవంబర్ 25: లక్షెట్టిపేట గ్రామంలో ఈ నెల 29వ తేదీన నిర్వహించే ఆదివాసీ తొలి ఐఏఎస్ తుకారాం 26వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ అన్నారు. ఉట్నూర్‌లోని క్యాంపు కార్యాలయంలో వర్ధంతి సభకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో సభ నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలించాలి..

ఎదులాపురం, నవంబర్ 25 : ప్రజావాణిలో వచ్చే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని శిక్షణ కలెక్టర్ అభిగ్యాన్ మాలవీయ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొని అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్యం, పంచాయతీ, పింఛన్, ఉపాధి, పరిశ్రమల శాఖలకు సంబంధించి 63 దరఖాస్తులు వచ్చాయి. అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ట్రెయినీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవీయ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, డీఆర్డీవో సాయన్న, జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

నిర్మల్ అర్బన్, నవంబర్ 25 : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిశోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లలు పంపిణీ

ఖానాపూర్, నవంబర్ 25: ఖానాపూర్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవో విజయ్‌కుమార్, ఎంపీడీవో సునీత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తోటి ఉద్యోగికి సాయం

కుంటాల, నవంబర్ 25 : కుంటాల మండల సమాఖ్య యందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న కుర్ర నవీన్ తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. పేద కుటుంబం కావడంతో కుంటాల మండల సమాఖ్య, వీవోలు, ఐకేపీ సిబ్బంది అందరూ కలిసి సోమవారం బాధిత ఉద్యోగికి రూ. 25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సమాఖ్య కార్యదర్శి సురేఖ, సమాఖ్య సభ్యులు సీసీలు, అకౌంటెంట్, వీఓఏలు, సభ్యులు పాల్గొన్నారు.

తైక్వాండో రాష్ట్ర అసోసియేట్ సెక్రటరీగా అక్షయ్

నిర్మల్ అర్బన్, నవంబర్ 25 : నిర్మల్‌కు చెందిన అక్షయ్ కుమార్ స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ కోఆర్డినేటర్, తైక్వాండో రాష్ట్ర అసోసియేట్ జాయింట్ సెక్రటరీగా అక్షయ్ నియామకమయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన తైక్వాండో సమావేశంలో అక్షయ్‌ను ఎన్నుకున్నారు. తన ఎంపికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు ఆయనను అభినందించారు.

పింఛన్ ఇప్పిస్తానని డబ్బులు కాజేసిన దుండగుడ